## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు



ఇనుగుర్తి: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ రైతులకు కరెంట్ కష్టాలు తప్పవు. 3 గంటల కరెంటు అసలే సరిపోదు. ఎన్నికల్లో ఓట్ల కోసమే కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడుతాండ్రు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా ఇవ్వండం వల్లే రైతులకు ఏ బాధ లేదు. ఇప్పుడు రాష్ట్రంలోఎక్కడా పంటలు ఎండే పరిస్థితి లేదు. రైతులు నిరంతరం కరెంట్ కోసం చూడాలా..? ఎక్కువ మంది చిన్నకారు రైతులే ఉన్నరు. వారు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది అవుతది. అయినా ఇక్కడ అవి పనిచేయవు. కేసీఆర్ రైతులకు కరెంటు కష్టాలు తీర్చిండు. రెండు పంటలు పండిస్తున్నాం. మాకు కరెంటు బాధ లేకుండా పోయింది. మళ్లీ కేసీఆరే రావాలి.

**–మోటమారి లచ్చయ్య, రైతు, ఇనుగుర్తి**

## ధరణితో భూముల సమస్యలు పరిష్కారమైనయి



కొత్తగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చేందుకు ధరణిని తీసుకొచ్చింది. ప్రతి గ్రామంలో రైతుల భూములను సర్వే చేయించి వారి పేర పక్కా పట్టాలు తయారు చేయించి ఇచ్చింది. పట్టాలు అందించడంలో రైతులకు రైతు బంధు, రైతు బీమా వస్తున్నది. అంతేకాకుండా మా భూములు అన్యాక్రాంతం కాకుండా మాకు ఒక ఆధారం లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తీసేస్తా అంటున్నది. ధరణిని రద్దు చేస్తే మా భూములకు రక్షణ కరువు అవతది. ధరణి ఉండాలే. ఉంటేనే ఏ సమస్య ఉండదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక కష్టాలు పడ్డాం. మళ్లీ ఆ కష్టాలు పడలేము.. అయినా మంచి చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్నే అందరూ కోరుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఎవరూ నమ్ముతలేదు. అది రాదు కూడ.

**–మాలోత్ వీరన్న, రైతు, ముస్మీ**





అయోధ్యపురంలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న భరత్‌కుమార్‌రెడ్డి

## వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

గూడూరు: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, మహబూబాబాద్‌లో గెలిచేది బానోత్ శంకర్‌నాయకేనని పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం బొద్దుగొండ, అయోధ్యపురం గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అమలు చేశారనారు. మళ్లీ వచ్చే కేసీఆర్ ప్రభుత్వంలో ఆసరా పింఛన్లు, రైతుబంధు పథకాలను పెంచుతున్నారని, బీసీలకు కూడా పోడు పట్టాలిస్తారని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, గుగులోత్ తులసీరాం, నాయకులు లక్ష్మీనారాయణ, యాకయ్య, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకలు ప్రచారం నిర్వహించారు.

# బీఆర్‌ఎస్‌తోనే ఇంటింటా సంక్షేమ పథకాలు

- ప్రతిపక్షాల మాటలు నమ్మి, ఆగం కావద్దు
- ఏఎంసీ డైరెక్టర్ హరీశ్‌నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు

కేసముద్రం, నవంబర్ 27: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని ఏఎంసీ డైరెక్టర్, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పేదల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మర్చిపోవద్దని కోరారు. రైతు బంధు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు వంటి పథకాలు ఆర్థికంగా ప్రయోజనం కలిగించాయన్నారు. 24 గంటల కరెంట్, సాగు నీరు ఇవ్వడంతో రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, ఆసరా పింఛన్లు రూ.5016, దివ్యాంగులకు రూ.6016, రైతుబంధు రూ.16వేలకు పెంచుతారని, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు రూ.3వేల జీవన భృతి ఇస్తారని తెలిపారు. 47 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేయని అభివృద్ధి సీఎం కేసీఆర్ 9 ఏండ్లలోనే చేశారని, కారు గుర్తుకు ఓటు వేసి శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యాల శివకుమార్, ధరావత్ భీమానాయక్, గొట్టం లక్ష్మీనారాయణ, తరాల వెంకన్న, అనిల్, తార్‌సింగ్, అనిల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నమూనా ఈవీఎంపై వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న హరీశ్‌నాయక్, నాయకులు

# అభివృద్ధి ప్రదాత శంకర్‌నాయక్‌ను గెలిపించాలి

**మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి**



19వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, నవంబర్ 27: సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మహబూబాబాద్‌ను అత్యంత వేగంగా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మున్సిపాలిటీలోని 6, 7, 16, 19, 24, 23, 35 వార్డుల్లో కౌన్సిలర్లతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహబూబాబాద్ వేగంగా అభివృద్ధి సాధించిందని, మరింత అభివృద్ధి సాధించుకునేందుకు మళ్లీ ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను గెలిపించాలని కోరారు. వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కాబట్టి మహబూబాబాద్‌లో శంకర్‌నాయక్‌ను గెలిపించుకొని మానుకోటను బంగా రు కోటగా మార్చుకోవాలన్నారు. ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకుడు, 24వ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, 23వ వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవీ రఘు, కిరణ్, ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, గద్దె నీరజా రవి, 7వ వార్డు ఇన్‌చార్జి ఎలేందర్, దార యాదగిరిరావు, రాంజీ, బాబా, సంతోష్, ఎమ్మెల్యే తనయుడు సూర్యచంద్ర, 16వ వార్డు ఇన్‌చార్జి బానోత్ వెంకట్రామ్, చారి, ఎడ్ల శ్రీనివాస్, నీలం వెంకటేశ్వర్లు, సోమ సుమతి, కృష్ణ, హాతీరాం, రామకృష్ణ, బాలు పాల్గొన్నారు.



మహబూబాబాద్ నియోజకవర్గం ఇనుగుర్తి మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.. నాయకులు సుమన్‌గౌడ్, రల్లి శేఖర్, భిక్షపతి, నరహరి, గుండువేణు, కాలేరు లక్ష్మీనర్సు, మల్లం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటపై గులాబీ జెండా ఎగరేద్దాం

నెల్లికుదురు, నవంబర్ 27: నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మానుకోటపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండాను ఎగరేద్దామని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్ 10 ఏండ్లలో మానకోట నియోజకవర్గాన్ని ఎనలేని అభివృద్ధి చేశారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. పని చేయకుండా అధికారం కోసం మాయమాటలు చెప్పడానికి వచ్చే వాళ్లను నమ్మొద్దన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, నెల్లికుదురు సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి హెచ్ అశ్విన్, నాయకులు విజయ్, అశోక్, వెంకన్న, పులి రమేశ్ పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి



లక్ష్మీపురంలో నమూనా ఈవీఎంతో అవగాహన కల్పిస్తున్న నాయకులు

ఇనుగుర్తి, నవంబర్ 27: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు ప్రగతి సాధించాయని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో మోడల్ ఈవీఎం చూపుతూ సీరియల్ నంబర్ 2, కారు గుర్తుకు ఓటు వేసి బానోత్ శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పేదల పార్టీ, అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి శంకర్‌నాయక్‌ను గెలిపించి, కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ముత్యాల యాకన్న, పల్లె రాము, బూత్ కమిటీ సభ్యులు తేజావత్ రమేశ్, బానాల యాకన్న, ముత్యాల దిలీప్, దాసరి వెంకన్న, గాడిపెల్లి ముత్తయ్య, నునావత్ శ్రీను, చిర్రగోని కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమై గోసపడుతం

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమై గోసపడుతామని, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని బీఆర్‌ఎస్ బేతోలు గ్రామ కార్యదర్శి షేక్ ఖాదర్ బాబా అన్నారు. సోమవారం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, సీఎం కేసీఆర్ ప్రతి కాలనీకి సీసీ రోడ్లు వేయించారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నంబర్ వన్ స్థానంలో నిలిపారని వివరించారు. కార్యక్రమంలో దార యాదగిరిరావు, భూక్యా రాంజీ, సంతోష్, శ్రీధర్, యూసుఫ్, జావిద్, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.



బేతోలులో మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు